## ఓటేసిన జెడ్పీ చైర్‌పర్సన్ గండ్ర జ్యోతి



శాయంపేట : మండలంలోని గోవిందాపూర్ గ్రామంలోని పోలింగ్ కేంద్రంలో వరంగల్ జిల్లా జెడ్పీ చైర్‌పర్సన్ గండ్ర జ్యోతి పార్లమెంట్ ఎన్నికల పోలింగ్‌లో తన ఓటు హక్కు వి నియోగించుకున్నారు. మండలంలోని పెద్దకో డెపాకకు చెందిన పార్లమెంట్ స్వతంత్ర అభ్యర్థి మంద నరేష్ తన ఓటు హక్కు విని యోగించుకున్నారు. ప్రగతి సింగారంలో ఎంపీపీ మెతుకు తిరుపతిరెడ్డి ఓటుహక్కును వినియోగించుకున్నారు.



ఆత్మకూరు : ఓటువేసిన 'కుడా' చైర్మన్ వెంకట్రాంరెడ్డి



కమలాపూర్: ఓటు హక్కు వినియోగించుకున్న కార్యకర్తలతో ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డి దంపతులు



పరకాల: ఓటు వినియోగించుకున్న మున్సిపల్ చైర్‌పర్సన్ అనిత రామకృష్ణ కుటుంబ సభ్యులు



వేలేరు : కమ్మరిపేటలో ఓటు హక్కును వినియోగించుకున్న డాక్టర్ గుండె విజయరామారావు



ఐనవోలు : ఓటు హక్కు వినియోగించుకున్న డీసీసీబీ చైర్మన్ రవీందర్‌రావు, ఎంపీపీ మధుమతి





దామెర : తక్కళ్లపహాడ్‌లో ఓటుహక్కు వినియోగించుకున్న వరంగల్ శ్రీనివాస్

ఆత్మకూరు : చంటి పిల్లతో వచ్చిన ఓటర్లు



ఎల్కతుర్తి : దామెరలో బారులుదీరిన ఓటర్లు



కమలాపూర్‌లో..





ఆత్మకూరు: హౌజుబుజుర్గులో బారులుదీరిన ఓటర్లు

# ప్రశాంతంగా ముగిసిన పోలింగ్

- ఓటు హక్కు వినియోగించుకున్న ఓటర్లు
- ఉత్సాహం చూపిన యువత
- బందోబస్తు ఏర్పాటు చేసిన పోలీసులు

**పరకాల:** పార్లమెంట్ ఎన్నికల పోలింగ్ ప్రక్రియ పరకాల నియోజకవర్గంలో ప్రశాంతంగా జరిగింది. మండలంలోని నాగారంలో బీఆర్ఎస్, కాంగ్రెస్ కార్యకర్తల మధ్య గొడవ మినహా మిగతా ప్రాంతాల్లో ప్రశాంతంగా జరిగింది. వృద్ధులు, వికలాంగులను మున్సిపల్ సిబ్బంది, జలంటీర్లు సహాయంగా నిలిచి వీల్‌చైర్స్‌ద్వారా పోలింగ్ కేంద్రాలకు తరలించారు. సాయంత్రం 6 గంటలకు పోలింగ్ సమయం ముగియటంతో ఓటర్లును గేట్ లోపలికి అనుమతించకుండా లోపలి భాగంలోనే ఉన్న ఓటర్లకు ఓటు వేసు అవకాశం కల్పించారు. రాత్రి 8 గంటలకు ఈవీఎంలను సీజ్ చేసిన పోలింగ్ అధికారులు పోలీస్ బందోబస్తుతో వరంగల్ ఎనుమాము మార్కెట్ యార్డులో ఏర్పాటు చేసిన స్ట్రాంగ్‌కు తరలించారు.

**ఆత్మకూరులో 76.71 శాతం పోలింగ్**

**ఆత్మకూరు :** మండల కేంద్రంతో పాటు మండలంలోని 32 పోలింగ్ బూత్‌ల్లో పార్లమెంట్ ఎన్నికల పోలింగ్ సోమవారం ప్రశాంతంగా ముగిసింది. మొత్తంగా 76.71 శాతం పోలింగ్ నమోదైంది. మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేసిన మోడల్ పోలింగ్ బూత్ ఆకట్టుకుంది. చంటిపిల్లలకు ఆట వస్తువులు ఏర్పాటు చేయడంతో తల్లిదండ్రులు క్యూలైన్‌లో నిల్చొని ఓటు వేశారు. మండల కేంద్రంలోని మోడల్ పోలింగ్ బూత్‌ను ఎన్నికల వ్యయపరిశీలకుడు దిలీబర్ పరిశీలించాడు. మండల కేంద్రంలో కుడా చైర్మన్ వెంకట్రాంరెడ్డి ఓటు వేశారు. పోలింగ్‌ను తహసీల్దార్ జగన్మోహన్‌రెడ్డి, ఎంపీడీఓ శ్రీనివాస్‌రెడ్డి, సీఐ క్రాంతికుమార్, ఎస్సై రాజేష్‌రెడ్డి పరిశీలించారు.

**78.61 శాతం పోలింగ్**

**ఎల్కతుర్తి:** పార్లమెంట్ ఎన్నికల పోలింగ్ సరళి సోమవారం ప్రశాంతంగా ముగిసింది. భీమదేవరపల్లి మండలం ముల్కనూర్‌లో మాజీ ఎమ్మెల్యే అల్గిరెడ్డి ప్రవీణ్‌రెడ్డి దంపతులు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. అలాగే వరంగల్ బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి మారేపల్లి సుధీర్‌కుమార్ స్వగ్రామంలో తన ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఎల్కతుర్తి మండలంలో 78.61 పోలింగ్ శాతం నమోదు కాగా భీమదేవపల్లిలో 73.67 శాతం నమోదైనట్లు అధికారులు తెలిపారు.

**78.81 శాతం నమోదు**

**ఐనవోలు:** మండలంలోని 17 గ్రామాల్లో ఓటింగ్ సోమవారం ప్రశాంతంగా ముగిసిందని తహసీల్దార్ విక్రమ్ కుమార్ తెలిపారు. మండల వ్యాప్తంగా వర్ధన్నపేట, స్టేషన్ ఘన్‌పూర్ నియోజకవర్గ పరిధిలో 36121 ఓటర్లకు గాను 28469 మంది ఓటుహక్కు వినియోగించుకోగా 78.81 శాతం పోలింగ్ నమోదైంది. ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు, పార్లమెంట్ అభ్యర్థులు అరూరి రమేష్, కడియం కావ్యలు పలు పోలింగ్ కేంద్రాలను సందర్శించి ఓటింగ్ సరళిని పరిశీలించారు. అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి సిడాం దత్తు ఇతర ఎన్నికల అధికారులు మండలంలో పర్యటించారు. పోలీసులు పటిష్ట బందోబస్తు నిర్వహించారు. డీసీసీబీ చైర్మన్ మార్నేని రవీందర్‌రావు, ఎంపీపీ మధుమతిలు మండల కేంద్రంలో ఓటు హక్కు వినియోగించుకున్నారు.

**73.77 శాతం నమోదు**

**కమలాపూర్ :** మండల వ్యాప్తంగా 54,328 ఓట్లకు గాను 40,77 ఓట్లు పోలయ్యాయని, మొత్తంగా 73.77 పోలింగ్ శాతం నమోదైనట్లు ఎన్నికల అధికారులు తెలిపారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరుగకుండా స్థానిక సీఐ ఇ.హరికృష్ణ సిబ్బందితో కలిసి బందోబస్తును పర్యవేక్షించారు. హుజూరాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి, బీఆర్ఎస్వీ రాష్ట్ర అధ్యక్షుడు గెల్లు శ్రీని వాస్‌యాదవ్, మాజీ మంత్రి ఇనుగాల పెద్దిరెడ్డి, కాంగ్రెస్ పార్టీ హుజూరాబాద్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ ఒడితల ప్రణవ్, స్వతంత్ర అభ్యర్థి పేరాల మానసరెడ్డి మండలంలోని పోలింగ్ కేంద్రాలను వేర్వేరుగా సందర్శించి పోలింగ్ సరళిని పరిశీలించారు. కాజీపేట ఏసీపీ తిరుమల్‌తో కలిసి అడిషనల్ డీసీపీ రవీందర్ మండలంలోని పోలింగ్ కేంద్రాలను పరిశీలించి బందోబస్తును, పోలింగ్ సరళిని పరిశీలించారు.

**68 శాతం పోలింగ్ నమోదు**

**నడికూడ:** మండలంలోని పలు గ్రామాల్లో సోమవారం జరిగిన పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది. అనుకున్న సమయాన్ని కంటే ముందే పోలింగ్ ముగిసినా సమయం వరకు అధికారులు వేచి చూశారు. మొత్తం 68 శాతం పోలింగ్ నమోదైంది.

**దామెరలో కొద్దిసేపు ఈవీఎం మొరాయింపు**

**దామెర:** మండల వ్యాప్తంగా సోమవారం నిర్వహించిన ఎన్నికలు ప్రశాంతంగా ముగిసినట్లు తహసీల్దార్ జ్యోతివరలక్ష్మీదేవి తెలిపారు. మండలంలోని సింగరాజుపల్లిలో ఉదయం నిర్వహించిన మాక్ పోలింగ్ సందర్భంగా ఈవీఎం కాసేపు మొరాయించినప్పటికీ దానిని సరిచేసి ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. మండల వ్యాప్తంగా ఉదయం కొంత మందకోడిగా పోలింగ్ కొనసాగినా సాయంత్రం వరకు పుంజుకున్నట్లు పేర్కొన్నారు. దామెరలో మహిళ కోసం ఏర్పాటు చేసిన 118 పోలింగ్ బూత్‌లో యువతులు, వృద్ధ మహిళలు ఆనందంతో తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఎస్సై కొంక అశోక్ ఆధ్వర్యంలో పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు. కోగిల్వాయి, దామెరలో మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి, దామెరలో బీజేపీ రాష్ట్ర నాయకులు పగడాల కాళీప్రసాదరావు పర్యటించి పోలింగ్ స్టేషన్లను పరిశీలించారు. మండలంలోని తక్కళ్లపహాడ్‌లో ప్రముఖ సినీగేయ రచయిత, సంగీత దర్శకులు వరంగల్ శ్రీనివాస్ వా రి కుటుంబ సభ్యులతో ఓటుక్కును వినియోగించుకున్నారు.

**72.60 శాతం నమోదు**

**శాయంపేట :** మండలంలోని 24 గ్రామాల్లో సోమవారం ప్రశాంతంగా జరిగింది. కొత్తగట్టు సింగారంలో మాక్ పోలింగ్‌లో వీవీ ప్యాడ్ మొరాయించడంతో మరొకటి మార్చి ప్రక్రియ కొనసాగించారు. మండలంలోని 42 పోలింగ్ కేంద్రాల్లో 33,752 మంది ఓటర్లు ఉండగా 24,139 మంది ఓటు హక్కు వినియోగించుకోవడంతో 72.6శాతం పోలింగ్ జరిగినట్లు అధికారులు ప్రకటించారు. పోలింగ్ సరళిని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు సందర్శించి పరిశీలించారు. వరంగల్ జెడ్పీ చైర్‌పర్సన్ గండ్ర జ్యోతి గోవిందాపూర్ పెద్దకోడెపాక గ్రామాల్లోని పోలింగ్ సరళిని పరిశీలించారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా పరకాల ఏసీపీ కిషోర్‌కుమార్, సీఐ రంజిత్‌రావు, ఎస్సై ప్రమోద్‌కుమార్ పోలీస్ సిబ్బందితో భద్రత చర్యలు చేపట్టారు.

**78 శాతం నమోదు**

**వేలేరు :** మండల వ్యాప్తంగా పోలింగ్ 78 శాతం నమోదైంది. కాగా కమ్మరిపేటలో మాజీ మంత్రి డాక్టర్ గుండె విజయరామారావు తన ఓటు హక్కును వినియోగించున్నాడు. బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి మారెపల్లి సుధీర్ కుమార్, మాజీ ఎమ్మెల్యే తాటికొండ రాజయ్యలు పోలింగ్ సరళిని పరిశీలించారు.

**ధర్మసాగర్‌లో 74.64 శాతం పోలింగ్ నమోదు**

**ధర్మసాగర్ :** మండలంలోని 19 గ్రామాల్లోని 49 బూత్‌లలో సోమవారం పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది. మండల వ్యాప్తంగా దాదాపు 74.64 శాతం పోలింగ్ జరిగిందని అధికారులు తెలిపారు.



వేలేరు : పీచరలో క్యూలో నిలబడిన ఓటర్లు



ఆత్మకూరు: తిరుమలగిరిలో ఓటు వేసిన యువఓటర్లు



శాయంపేట : గోవిందాపూర్‌లో బారులు దీరిన మహిళా ఓటర్లు



పరకాల : మాజీ ఎమ్మెల్యే ధర్మారెడ్డి దంపతులు



ధర్మసాగర్ : ధర్మసాగర్‌లో బారులుదీరిన ఓటర్లు



వేలేరు : ఓటింగ్ సరళి పరిశీలనకు వచ్చిన బీఆర్ఎస్ అభ్యర్థి సుధీర్ కుమార్



దామెర : మొదటిసారి ఓటు హక్కును వినియోగించుకున్న యువతులు



పరకాల : పరకాలలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల వద్ద ఓటు వేయడానికి క్యూలో నిల్చున్న ఓటర్లు



ఐనవోలు: పోలింగ్ కేంద్రం వద్ద బందోబస్తు నిర్వహిస్తున్న పోలీసులు



కమలాపూర్ : గూడూరులో ఓటు వేయడానికి క్యూలో నిల్చున్న ఓటర్లు



పరకాల : ఓటు హక్కు వినియోగించుకున్న యువతులు



ఆత్మకూరు : క్యూలైన్‌లో ఓటర్లు



ఎల్కతుర్తి : సూరారంలో ఓటు వేసిన వైస్ ఎంపీపీ కుటుంబ సభ్యులు



నడికూడ : వృద్ధురాలికి స్వాగతం పలుకుతున్న అధికారులు



దామెర : ల్యాదెల్లలో వృద్ధ మహిళను వీల్‌చైర్‌లో తీసుకెళ్తున్న వలంటీర్లు



వృద్ధులకు సహాయంగా నిలుస్తున్న మున్సిపల్ సిబ్బంది



ఐనవోలు: పోలింగ్ సరళి పరిశీలనకు వచ్చిన కాంగ్రెస్ అభ్యర్థి కడియం కావ్య



ఎల్కతుర్తి : మాజీ ఎమ్మెల్యే ప్రవీణ్‌రెడ్డి దంపతులు



దివ్యాంగ వృద్ధుడిని వీల్‌చైర్‌లో తీసుకొస్తూ..



ఐనవోలు: పున్నేలులో బారులుదీరిన ఓటర్లు

# భారీ వర్షంతో అన్నదాతలు ఆగమాగం

- నేలవాలిన వరి పంట, తడిసిన ధాన్యం
- నేరేడుపల్లిలో ఎగిరిపోయిన రేకులు

**శాయంపేట :** మండలంలోని వివిధ గ్రామాల్లో ఆదివారం రాత్రి కురిసిన భారీవర్షానికి అన్నదాతలు ఆగమాగమయ్యారు. చేతికి అంది వస్తుందనుకున్న వరిపంట నేలవాలింది. మొక్కజొన్న, వరిధాన్యం వర్షానికి తడిసి ముద్దయ్యాయి. కొనుగోలు కేంద్రాల్లో పేరుకుపోయిన వరిధాన్యం తూకం వేసిన ధాన్యం బస్తాలు తడిచిపోయాయి. సోమవారం రైతులు తడిసిన ధాన్యాన్ని, మక్కలను ఆరబెట్టుకుంటూ ఉండడంతో ఎన్నికల పోలింగ్ శాతం తగ్గిపోయింది. మండలంలోని ప్రగతిసింగారంలో తడిసిన ధాన్యాన్ని సోమవారం సీపీఎం మండల నాయకులు చిలుకల కొమురయ్య సందర్శించి పరిశీలించారు. రెవెన్యూ, వ్యవసాయ అధికారులతో సమగ్ర సర్వే చేపట్టి పంటనష్టపోయిన రైతాంగానికి ఎకరాకు రూ.50వేలు చెల్లించి ఆదుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

**ఎగిరిపోయిన రేకులు**

మండలంలోని నేరేడుపల్లెకు చెందిన ముష్కె లక్ష్మి ఇంటి పైకప్పు రేకులు ఆదివారం రాత్రి వీచిన గాలిదుమారం, భారీ వర్షానికి ఎగిరిపోయాయి. లక్ష్మి ఒక్కతే రేకుల ఇంట్లో ఒంటరిగా నివసిస్తుంది. ఎలాంటి ప్రాణనష్టం సంభవించలేదు. విషయం తెలుసుకున్న కాంగ్రెస్ గ్రామశాఖ అధ్యక్షుడు మోత్కూరి భాస్కర్ ఆమెను పక్క ఇంట్లో ఆశ్రయం కల్పించాడు. భోజన వసతి కల్పించాడు. ఈ విషయాన్ని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు దృష్టికి తీసుకెళ్లి పరిహారం అందించేలా కృషి చేస్తానని భరోసా ఇచ్చాడు.



తడిసిన ధాన్యాన్ని చూపుతున్న రైతులు



గాలి దుమారానికి ఎగిరిపోయిన రేకులు

# ముగిసిన బ్రహ్మోత్సవాలు

**శాయంపేట :** మండల కేంద్రంలోని శ్రీవెంకటేశ్వర స్వామి, శివమార్కండేయ ఆలయంలో ఏకాదశ వార్షిక కల్యాణ బ్రహ్మోత్సవాలు సోమవారం నాల్గో రోజు వైభవంగా ముగిశాయి. భద్రకాళి దేవస్థానం అర్చకులు గణేష్ ఆత్రేయ శర్మ, దుర్గాసాయి శర్మ, ప్రద్యుమ్న శర్మ, అచ్యుత్ శర్మ, సాయి ప్రణీత్‌శర్మ, సాయిరాజేష్ శర్మ, దుర్గాప్రసాద్ శర్మ ఆధ్వర్యంలో వేదమంత్రోచ్చరణల మధ్య షష్టి సుదర్శన హోమం, చండీహోమం, పూర్ణాహుతి, ధ్వజారోహణం, చక్రస్నానం కార్యక్రమాలను కన్నుల పండుగగా నిర్వహించారు. అనంతరం ఆలయ కమిటీ చైర్మన్ బాసాని సూర్యప్రకాష్ దంపతులు పండిత సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు. దీంతో బ్రహ్మోత్సవాలు ముగిసినట్లు తెలిపారు.కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్, ఎంపీటీసీ బాసాని చంద్రప్రకాశ్, ఆలయ అర్చకులు మార్త రాజ్‌కుమార్, తాటి రమేశ్, చిందం కర్ణాకర్, గ్రామస్తులు వెంకటేశ్వర్లు, లక్ష్మీనారాయణ, సదాశివుడు, చంద్రమౌళి, భక్తులు పాల్గొన్నారు.



సుదర్శన, చండీహోమం నిర్వహిస్తున్న అర్చకులు



భీమదేవరపల్లి , గూడూరులో ఓటు హక్కు వినియోగించుకున్న వృద్ధురాళ్లు